క్లుప్తంగా

ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై దాడి చేయడం దారుణం



నిరసన తెలుపుతున్న నాయకులు

యాదగిరిగుట్ట: ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై దాడి చేయడం దారుణమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, టీటీడీ లోకల్ అడ్వైజరీ మెంబర్ వడ్లోజు వెంకటేష్ అన్నారు. సీఎం జగన్‌పై జరిగిన దాడికి నిరసన యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏపీలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆదరణ పెరుగుతుండడంతో తట్టుకోలే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎన్ని దాడులు చేసి టీడీపీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. పక్కా ప్లాన్ ప్రకారమే జగన్‌పై దాడి చేశారన్నారు. సీఎం జగన్ త్వరగా కోలుకొని, ప్రజల మధ్యలోకి రావాలని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి పూజలు చేసినట్లు తెలిపార. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, సుర్వి వెంకటేష్‌గౌడ్, నగేష్, లక్ష్మి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వట్టిపల్లి శ్రీనివాస్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఖమ్మంపల్లి శివ, యూత్ వార్డు అధ్యక్షుడిగా పి.నరేష్, యూత్ ఉపాధ్యక్షడిగా నీలం కార్తీక్, వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సంగి రంజిత్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింహులు, రాజు, సిద్దిమల్లయ్య, సత్తయ్య, జహంగీర్, లక్ష్మణ్, రాములు, వెంకటేష్, భిక్షపతి, వినయ్ పాల్గొన్నారు.

పాటల సీడీ ఆవిష్కరణ

భువనగిరి : పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు తడిసిన మల్లారెడ్డి రూపొందించిన పాటల సీడీని ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ఆవిష్కరించారు. అంతకు ముందు బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ఆర్యవైశ్యులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, చందా మహేందర్ గుప్తా,శ్రీనివాస్, అచ్చయ్య, బలరాం,శ్రీనివాస్, వినయ్, భిక్షపతి, ఉప్పలయ్య, పరుశురాం, సంతోష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

ఆలేరురూరల్ : బీజేపీ నుంచి దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తీగల సాగర్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కిన మోదీ ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆరోపించారు. పేద ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన సీపీఎం భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు బండారు రవి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌రావు, బొప్పాని పద్మ, కిషోర్, నర్సింహులు, బాలరాజు, కల్లూరి మల్లేషం, జయరాములు, పోషెట్టి, రాజు, జహంగీర్, భిక్షం, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలి

ఆలేరు రూరల్ : ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై రాజకీయ పార్టీలు స్పష్టత ఇవ్వాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌పై అధికార ప్రకటన చేసి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని వాగ్దానం చేసిందని నేటికి ఎలాంటి ప్రకటన చేయకపోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, కల్లెపు అడివయ్య, ఉప్పలయ్య, ఎండీ సలీం, అశోక్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఇడెం స్వరూప స్మారక సేవా ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్ ఆదివారం సర్నేనిగూడెం గ్రామానికి చెందిన కోలాట బృందానికి చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇడెం రాధ, నీల పద్మ పాల్గొన్నారు.

ఉషారాణికి ఉగాది పురస్కారం



పురస్కారం అందుకుంటున్న ఉషారాణి

మోత్కూరు : పట్టణానికి చెందిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి రేగోటి ఉషారాణి ఉగాది పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ పద్మశాలి భవన్‌లో పద్మశాలి సంఘం సాహిత్య విభాగం అధ్యక్షుడు చిక్క రాందాస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పద్మశాలి కవి సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో ఉషారాణి కవితాగానం చేసి ప్రతిభ చాటుకున్నారు. అధ్యక్షుడు కందగట్ల స్వామి, గద్దం జగన్నాథం, డాక్టర్ త్రివేణి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలతో పాటు చౌటుప్పల్, రామన్నపేట, మోత్కూరు, అడ్డగూడూరు, సంస్థాన్‌నారాయణపురం మండలాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



యాదగిరిగుట్ట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి టౌన్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



యాదగిరిగుట్ట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోటకొండూరులో..



మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



భూదాన్‌పోచంపల్లిలో..



భువనగిరి టౌన్: భీమ్ యాత్ర నిర్వహిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : దండుమల్కాపురంలో..



సంస్థాన్ నారాయణపురం : అంబేద్కర్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుండాలలో..



అడ్డగూడూరులో..



రామన్నపేట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వలిగొండ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రాజాపేటలో..



బీబీనగర్: కొండమడుగులో ..



బీబీనగర్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి



రామన్నపేట : వెల్లంకిలో..



బొమ్మలరామారం : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువకులు, నాయకులు



ఆలేరు రూరల్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరి రూరల్ : తాజ్‌పూర్‌లో ..



సంస్థాన్ నారాయణపురంలో..



భువనగిరిటౌన్ : సీపీఐ కార్యాలయంలో..



మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘం నాయకులు



అడ్డగూడూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పింస్తున్న ఎమ్మెల్యే సామేల్

గ్రామ సభ నిర్వహించని అధికారులపై చర్య తీసుకోవాలి

వలిగొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించని అధికారులపై చర్య తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నాడు ప్రత్యేక గ్రామ సభ నిర్వహించకుండా అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రత్యేక గ్రామ సభ నిర్వహించని అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కరపత్రం ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం దేవాలయ ఆవరణలో కౌన్సిలర్ భోగ భామనుతివిష్ణు, దేవాలయ కమిటీ చైర్మన్ కడవేరు వెంకటేశం ఆవిష్కరించారు. ఈ నెల 17న సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత పుస్తకాల పంపిణీ

గుండాల: మండలంలోని రామారం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత పుస్తకాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞాన వేదిక సభ్యుడు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ భక్తులు దే వేంద్రాచారి, పంచాక్షరి, రామరాజు, ఉపేందర్, లక్ష్మీనారాయణ, రాజు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్దిరాం రెడ్డి(58) గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందారు. ట్రాక్టర్‌లో వడ్లు తరలిస్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం ఆయనను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశంగౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు పలువురు నాయకులు తదితరులు సిద్దిరాంరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దగ్ధం

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లి వద్ద ఆదివారం గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్లు తాకడంతో దగ్ధమైంది. వివరాలు.. భువనగిరికి చెందిన రైతు వలిగొండ మండలం వెంకటాపురం నుంచి ట్రాక్టర్‌లో లింగరాజుపల్లి మీదుగా గడ్డిని తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో లింగరాజుపల్లి గ్రామ శివారులో విద్యుత్ వైర్లు తాకడంతో ట్రాక్టర్‌తో పాటు గడ్డి పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. సుమారు రూ.9లక్షల నష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయాడు.

విరిగిపడిన రావిచెట్టు కొమ్మ

యాదగిరిగుట్ట: యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ తూర్పు ద్వారం మెట్ల దారి వద్ద రావిచెట్టు కొమ్మ ఆదివారం రాత్రి విరిగిపడింది. ఆ సమయంలో పక్కనే ప్రచార శాఖలో ఆలయ సిబ్బంది ఉన్నారు. ప్రచారశాఖ పక్కనే ఈ కొమ్మ పడటంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో ఆలయం మూసివేసి నివేదన చేస్తున్న సమయం కాబట్టి భక్తులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. చెట్టు కొమ్మ భారీ శబ్దంతో మెట్ల పక్కన ఉన్న చలువ పందిరిపై, విద్యుత్ స్తంభంపై పడటంతో అవి కుప్పకూలాయి. చెట్టు కొమ్మను తొలగించేందుకు ఆలయాధికారులు ప్రయత్నిస్తున్నారు.

బీఆర్‌ఎస్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యం



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: బీఆర్‌ఎస్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్‌లోకి చేరికలు ఆహ్వానిస్తున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండలానికి చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరినైనా పార్టీలో చేర్చుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ లెంకల సుజాత, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ, ఎండి.అబ్దుల్ నబీ, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, బీజేపీ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు బయ్యని రాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొల్లెపల్లి సీతయ్య , కొండగడప గౌడ సంఘం అధ్యక్షుడు అంబటి నర్సయ్య, బీఆర్‌ఎస్ పట్టణ జనరల్ సెక్రటరీ కూరెళ్ల రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.మునీర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కారుపోతుల వెంకట్, సురేష్, కరుణాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



చౌటుప్పల్ పరిధి లింగోజిగూడెంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ విజయాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, కడారి అయిలయ్య, బాతరాజు ప్రవీణ్, దామోదర్‌రెడ్డి, కొండాపురం దుర్గయ్య, సత్తయ్య, భాస్కర్, శేఖర్‌రెడ్డి, లింగస్వామి, కృష్ణ, మల్లేషం, వెంకట్‌రెడ్డి, నర్సింహ, మహేష్, నవీన్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు దోనూరి వీరారెడ్డి, జక్కలి రాజు, భాస్కర్ నర్సింహ్మా, వంగరి రఘు, సూరపల్లి శివాజీ, దాసోజు వెంకటాచారి, జగత్‌కుమార్, కిరణ్, శంకర్, మహేందర్‌రెడ్డి తదితరలున్నారు.

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని మొరిపిరాల, సింగారంలో బీజేపీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బండారు సత్యనారాయణ, మేడి సాగర్, గణేష్‌రెడ్డి, సాయికిరణ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమాలు

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్ల బావి, కొండాపురం గ్రామాల మధ్య ఉన్న సీతారామ,లక్ష్మణ, హన్మంతు సమేత నూతన జయ స్తంభ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో హోమాలు నిర్వహించారు. ఈ హోమాల్లో పలువురు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మజ్జిగ పంపిణీ



భువనగిరి : మజ్జిగ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

భువనగిరి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో గుర్రాల లక్ష్మమ్మ, లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల సంతోష శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కేంద్రంలో..

మోత్కూరు: మండలంలోని బుజిలాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ దివంగత సూరోజు తిరుపతయ్య శత జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, యాదమ్మ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, అరవిందరాయుడు, వెంకన్న, జె.సుబ్రమణ్యశర్మ, బుగ్గయ్య, సోమేశ్వర్, వెంకన్న, సోమయ్య, నర్సయ్య, సత్తయ్య, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు జగన్మోహన్, చంద్రశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మిర్యాల మల్లేశం, అంబటి బాలరాజు, నీల ఐలయ్య, పోచబోయిన మల్లేశం, బొంత మహాత్మ, మోటె యాదగిరి, బండ లింగస్వామి, బేడిద లింగస్వామి, గుంటోజు సైదాచారి, మేడి శంకర్ గుర్రం చంద్రమసళి, వెంకటేశం, యాదగిరి పాల్గొన్నారు.

వైభవంగా బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలో ఆదివారం దుర్గమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్, మాజీ మంత్రి బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పాల్త్య హనుమంతు నాయక్, రేకల బాల్‌నర్సింహ, ఈదులకంటి కరుణాకర్, కొండం ఉపేందర్ గౌడ్, గడ్డమీది చంద్రం, నాయిని పూర్ణచందర్, అవిశెట్టి పాండు, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కాయితి వెంకట్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్, పల్లెర్ల యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల వెంకటేశం, ర్యాకల శ్రీనివాస్, జనగాం పాండు, ఏవీ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయంలో మహా పడిపూజ

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, మహా పడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, రామాలయం అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్లు లింగస్వామి, శిరీషపరమేష్, ఆలె నాగరాజు ప్రతినిధులు మంచికంటి భాస్కర్, తూర్పాటి శంకర్, దాచేపల్లి ప్రకాష్, మొగుదాల రమేష్, నర్సింహ , కాంశెట్టి చంద్రశేఖర్, సాయిలు, ఆంజనేయులు, అనిల్‌కుమార్, రాజేందర్, సుదర్శన్ పాల్గొన్నారు.

రామన్నపేట : హరిహరపుత్ర అయ్యప్పస్వామి జన్మనక్షత్రం పురష్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలేరు వీరేశం, జాల శేఖర్‌రెడ్డి, బాబు, జెల్ల వెంకటేశం, మార్కెండేయ, సైదులు, నూకల సైదులు, శ్రీనివాస్, సుధాకర్, ప్రవీన్, రమేష్, శివ, శ్రీకాంత్, సత్యం, ఎస్.సాయి, పురుషోత్తం పాల్గొన్నారు.